RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 306 పేజీలు : 6 వెల: రూ : 2 మంగళవారం , 26 - మార్చి 2024

# టీఎస్పీయస్సీ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ రాత



## పరీక్ష ఫలితాలు విడుదల

హైదరాబాద్, మార్చి 25: తెలంగాణ రాష్ట్ర వెటర్నరీ, పశుసంవర్ధక శాఖలో ఖాళీగా ఉన్న వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి నిర్వహించిన రాత పరీక్ష ఫలితాలను టీఎస్పీయస్సీ విడుదల చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఫలితాల జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను విడుదల చేసింది. పరీక్ష రాసిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. కాగా ఈ నోటిఫికేషన్ కింద వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ (క్లాస్-ఎ) పోస్టులు 170, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ (క్లాస్-బి) పోస్టులు 15 భర్తీ కానున్నాయి. గతేడాది జులైలో రాత పరీక్ష నిర్వహించగా.. అందుకు సంబంధించిన ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి. ఎంపికైన అభ్యర్థులకు త్వరలోనే ధ్రువపత్రాల పరిశీలన చేపట్టనున్నారు. ఎప్పుడనేది కమీషన్ త్వరలో వెల్లడించనుంది.

# ఎన్నికల రణరంగంలోకి వైఎస్ జగన్



వాస్తవ తెలంగాణ న్యూస్ : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల రణరంగంలో దిగనున్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో నేరుగా ప్రజా క్షేత్రంలో ప్రచారానికి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అడుగుపెట్ట బోతున్నారు. దీనితో వైఎస్ ఎన్నికల క్యాంపెయిన్ పై ఎపి పాలిటిక్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. బస్ యాత్ర వేదికగా వైఎస్ జగన్ పార్టీలో సరికొత్త జోష్ నింపబోతున్నారు. ఎపిలో ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే అభ్యర్థుల తుది జాబితా విడుదల చేసిన వైసీపీ అధినేత రాష్ట్ర వ్యాప్తంగా బస్ యాత్ర ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే ఎపిలో ఇటీవల వైసీపీ భారీ ఎత్తున నిర్వహించిన సిద్ధం సభలకు కొనసాగింపుగా వైఎస్ జగన్ బస్సు యాత్ర ప్రారంభించబోతున్నారు. ఇప్పటికే న్నికల షెడ్యూల్ విడుదలకి ముందు 4 సిద్ధం సభలను లక్షలాది మంది పార్టీ కార్యకర్తలతో భారీ ఎత్తున నిర్వహించింది వైసీపీ. ఇక ఇప్పుడు ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో అదే జోష్ కొనసాగింపుగా బస్సు యాత్ర చేపడుతున్నారు వైఎస్ జగన్, ఇడుపులపాయ నుంచి ఉత్తరాంధ్ర వరకూ ఈ బస్సు యాత్ర నిర్వహించాలని వైసీపీ ఇప్పటికే షెడ్యూల్ ఫిక్స్ చేసింది. ఇక ఇప్పటికే నిర్వహించిన సిద్ధం సభల గ్రాండ్ సక్సెస్ కావడం జాతీయ స్థాయిలో పెద్ద చర్చ జరుగుతోంది. ఇక క్షేత్రస్థాయిలో మేం సిద్ధం, మా బూత్ సిద్ధం అని బూత్ స్థాయిలో పార్టీ నేతల్లో జోష్ నింపింది వైసీపీ. వైఎస్ జగన్ ఇడుపులపాయ నుంచి బస్సు యాత్రను ప్రారంబించ బోతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్టీ క్యాడర్,లీడర్ వరకు అందరిని ఎన్నికల యుద్ధానికి సన్నద్ధం కావాలని డిక్లేర్ చేసేలా బస్ యాత్ర ఉండబోతుంది. బస్ యాత్ర వచ్చే 18వ తేదీ వరకూ కొనసాగే అవకాశం ఉంది. ఇక సిద్ధం సభలు జరిగిన నాలుగు నియోజకవర్గాలు పోను మిగిలిన నియోజకవర్గాలన్నీ కలిసి వచ్చేలా బస్సు యాత్ర ప్లాన్ జరిగేలా రూట్ మ్యాప్ సిద్ధం చేస్తుంది వైసీపీ. 2019 ఎన్నికలముందు జరిగిన వైఎస్ జగన్ ప్రజా సంకల్ప యాత్ర తరహాలోనే 2024 ఎన్నికలకు నెల రోజుల ముందు మేమంతా సిద్ధం పేరుతో బస్ యాత్ర జరగనుంది. వైఎస్ నేరుగా పూర్తిగా బస్ యాత్రలోనే ఉండటంతో పాటు పండుగలు, సెలవులు వచ్చినా ఆయన అక్కడే బస చేసేలా వైసీపీ ఏర్పాట్లు చేసింది. బస్సు యాత్రలో మొదటిరోజు ఇడుపుల పాయలో వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులు అర్పించి సాయంత్రం ప్రొద్దుటూరు చేరుకుని అక్కడ తొలి మేమంతా సిద్ధం సభలో సిఎం జగన్ మోహన్ రెడ్డి ప్రసంగించనున్నారు. ఐదేళ్ల పాలనలో సలహాలు, సూచనలను ఆయా వర్గాల నుంచి వైఎస్ జగన్ అడిగి తెలుసుకోనున్నారు. ఇక బస చేసిన ప్రాంతాల్లోనే ఆయా జిల్లాల్లోని ముఖ్య నేతలు కార్యకర్తలతో వైఎస్ జగన్ భేటీ అవుతారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, నియోజకవర్గ పరిధిలో నేతల మధ్య ఉన్న వివాదాలకు చెక్ పెట్టేలా వారితో చర్చించడంతో పాటు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేయనున్నారు.

# ఐపీఎల్ పూర్తి షెడ్యూల్ విడుదల..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్ ఉత్కంఠ భరింతంగా సాగుతోంది. ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లు అభిమానులను మునివేళ్లపై నిలబెడుతున్నాయి. అన్ని జట్లు మైదానంలో నువ్వానేనా అన్నట్టు తలపడుతూ అసలైన క్రికెట్ మజాను అందిస్తున్నాయి. ఈ సమయంలోనే ఐపీఎల్ 17వ సీజన్ పూర్తి షెడ్యూల్ వచ్చేసింది. టోర్నీ ఆరంభానికి ముందు తొలి విడత షెడ్యూల్ విడుదల చేసిన బీసీసీఐ తాజాగా పూర్తి షెడ్యూల్‌ను ప్రకటించింది. లోక్‌సభ ఎన్నికల నగారా మోగినప్పటికీ ఈసారి మొత్తం 74 మ్యాచ్‌లను భారత్-లోనే నిర్వహిస్తామని స్పష్టం చేసింది. అంతేకాదు క్వాలిఫయర్, ఎలిమినేటర్ మ్యాచ్‌లకు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదిక కానుందని తెలిపింది. ఇక ఫైనల్ ఫైట్‌ను అందరూ ఊహించినట్టుగానే చెన్నైలోని చెపాక్ స్టేడియంలో నిర్వహించనున్నారు. మే 26వ తేదీన టైటిల్ పోరు జరిగే చాన్స్ ఉంది.

# తిరుమలలో వైభవంగా పున్నమి గరుడ సేవ



తిరుమల శ్రీవారి ఆలయంలో గరుడ సేవ కనుల పండువలా సాగింది. పౌర్ణమి సందర్భంగా సేవను టీటీడీ నిర్వహించింది. సోమవారం రాత్రి 7 గంటలకు గరుడ వాహన సేవ ప్రారంభం కాగా.. సర్వాలంకార భూషితుడైన మలయప్ప స్వామివారు గరుడునిపై కొలువుదీరి.. ఆలయ మాడవీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాల్లోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజేస్తారని పండితులు తెలిపారు. అంతేగాక జ్ఞాన వైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటి విశ్వాసమని పేర్కొన్నారు. వాహన సేవలో సుప్రీంకోర్టు రిటైర్డ్ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ, తిరుమల చిన జీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

# క్రాంతి కాలనీ రోడ్డు నెంబర్ ఒకటి లో

## - వేడుకలలో కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్





చెంగిచర్ల - వాస్తవ తెలంగాణ :మేడ్చల్ జిల్లా జిల్లా మేడిపల్లి మండలం చెంగిచర్ల క్రాంతి కాలనీ రోడ్డు నెంబర్ ఒకటిలో హోలీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులు, యువతి యువకులు పరస్పరం రంగులు చల్లుకోని హోలీ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చాలుకుంటూ చిన్న పెద్ద యువత అంతా ఇంద్ర ధనస్సు వర్ణాలతో తడిసి ముద్దయారు. ఒకరిపై ఒకరు రంగులు చాలుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఒకరికొకరు అలింగనం చేసుకొని డి జె ద్వనుల నడుమ సంగీతానికి లయబద్ధంగా నృత్యాలు చేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. చిన్న పెద్ద కుల మత బేధం లేకుండా సామూహికంగా వేడుకలను నిర్వహించి పండుగను ఆహ్వాదించారు. నిత్య జీవితంలో కష్టాలను కాసేపు మరిచి వయోబేధం లేకుండా అన్ని వర్గాల ప్రజలు హోలీ పండుగ వేడుకలలో పాల్గొన్నారు. హోలీ పండుగ భారతీయ సామాజిక సాంస్కృతిక జీవన ప్రత్యేకతను వసంతాన్ని తమ జీవితాల్లోకి ఆహ్వానిస్తూ జరుపుకొనే హోలీ పర్వదిన సందర్భంగా ఆ ప్రకృతిమాత మా అందరిని చల్లగా చూడాలని దేవుణ్ణి ప్రార్థించరు. ఈ హోలీ వేడుకలలో చిన్న పెద్ద తేడా లేకుండా హోలీ వేడుకలలో పాల్గొన్నారు.

# హైలైట్స్

## తెలంగాణలో పెరుగుతున్న ఎండలు..



### మరో ఐదురోజులు ఇదే పరిస్థితి..!

రాష్ట్రంలో ఎండలు క్రమంగా పెరుగుతున్నాయి. పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీలు దాటాయి. రాత్రి పూట 26 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. చాలా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదయ్యాయి. సోమవారం మధ్యాహ్నం వరకు నిర్మల్ జిల్లా అక్కాపూర్‌లో 41.1, డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఆ తర్వాత నిజామాబాద్ మోర్తాడ్‌లో 41 డిగ్రీలు, ఆసిఫాబాద్ (కుమ్రంభీం) 40.9, చాప్రాలా (ఆదిలాబాద్) 40.8, రైనిగూడెం (సూర్యాపేట) 40.7, కోరట్‌పల్లి (నిజామాబాద్) 40.7, వడ్డేమాన్ (మహబూబ్‌నగర్) 40.6, దస్తూరాబాద్ (నిర్మల్) 40.6, ఆదిలాబాద్ 40.5, సిరికొండ 40.5, డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు టీఎస్‌డీపీఎస్ తెలిపింది. రాబోయే రోజులు ఉష్ణోగ్రతలు మరో రెండు మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉదయం సమయంలో స్వల్పంగా ఆకాశం మేఘావృతమై ఉంటున్నది. మధ్యాహ్నం వరకు ఎండ దంచికొడుతున్నది. ఇక హైదరాబాద్‌లోనూ వచ్చే రాగల ఐదురోజులు ఎండ తీవ్రత కొనసాగు అవకాశం ఉందని.. ఉదయం సమయంలో పొగమంచు పరిస్థితులుంటాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ నెల 28, 29, 30 తేదీల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అధికారి శ్రావణి తెలిపారు. రాత్రిపూట 25-26 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఏప్రిల్ రెండో వారం నుంచి ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని.. ఏప్రిల్, మే మాసాల్లో వడగాల్పుల తీవ్రత అధికంగా ఉంటుందని తెలిపారు.

## మాస్కో ఉగ్రదాడి ఘటన.. కోర్టు ముందు నేరాన్ని అంగీకరించిన ఉగ్రవాదులు



రష్యా రాజధాని మాస్కోలో శుక్రవారం రాత్రి భారీ ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై స్థానిక పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ దాడి ఘటనలో ఇప్పటి వరకూ 11 మందిని అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. ఆ 11 మందిలో నలుగురు ఉగ్రవాదులు ఉన్నారు. ఆ నలుగురిలో ముగ్గురు ముష్కరులు తాజాగా నేరాన్ని అంగీకరించారు. దీంతో ఈ నలుగురినీ మే 22 వరకూ కస్టడీలోకి తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. తమ అదుపులో ఉన్న దలేర్డ్జోన్ మిర్జోయెవ్ (32), సైదాక్రమి రచబలిజోడా (30), ముఖమ్మద్సోబిర్ ఫైజోవ్ (19), షంసిదిన్ ఫరీదుని (25) ముష్కరుల్ని మాస్కోలోని బాస్మన్నీ జిల్లా కోర్టు ముందు పోలీసులు హాజరుపరిచారు. వారిలో ముగ్గురు నేరాన్ని అంగీకరించారు. సంగీత కచేరీపై తుపాకులు, బాంబులతో విరుచుపడిన వారిలో తామూ ఉన్నామని కోర్టుకు వెల్లడించారు. కాగా, వీరిని ఆఫ్ఘానిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఇస్లామిక్ స్టేట్-ఖొరాసన్ ఉగ్రముఠాకు చెందిన వారిగా అనుమానిస్తున్నారు. ఈ నలుగురిలో ముగ్గురు కోర్టు ముందు నేరాన్ని అంగీకరించగా.. ఒకరు మాత్రం మాట్లాడలేని స్థితిలో ఉన్నట్లు తెలిసింది. అతడు విచారణ జరుగుతున్నంత సేపూ వీల్‌ఛైర్‌లో కళ్లు మూసుకొనే ఉన్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. మిగిలిని ముగ్గురూ కూడా తీవ్ర గాయాలతో ఉన్నట్లు తెలిపింది. శుక్రవారం రాత్రి ప్రముఖ రష్యన్ రాక్ బ్యాండ్ ఫిక్‌నిక్ సంగీత కార్యక్రమం జరుగుతున్న క్రాకస్ సిటీ కన్సర్ట్ హాల్‌లోకి ప్రవేశించిన దుండగులు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనకు తామే బాధ్యులమని ఐఎస్ఐఎస్ ప్రకటించింది. తొలుత కన్సర్ట్ హాల్‌లోకి ప్రవేశించిన దుండగులు అక్కడున్నవారిపై కాల్పులు జరిపి బీభత్సం సృష్టించారు. మ్యూజిక్ షో ముగియడంతో బయటకు వెళ్తున్న సమ-యంలో ఒక్కసారిగా కాల్పులు జరిపారు. అయితే ఏం జరుగుతుందో తెలియక అక్కన్నవారు సీట్ల మధ్య దాక్కున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. హాలులో చిక్కుకున్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ దాడి ఘటనలో సుమారు 130 మందికిపైగా ప్రాణాలు కోల్పోగా.. వంద మందికి పైగా గాయాలపాలయ్యారు.

# శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి





రామంతపూర్, మార్చి 25( వాస్తవ తెలంగాణ ): రామాంతపూర్ డివిజన్ ,శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలు, శ్రీ స్వామీ వారి కళ్యాణ మహోత్సవ వేడుకలలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి , మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు తో కలిసి పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నియోజకవర్గ ప్రజలందరికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి ,కొప్పు నర్సింగ్ రావు, సూరం శంకర్ ,చాంద్ పాషా,శంకర్ , రాజు ,వెంకట్ రెడ్డి ,ప్రశాంత్ గౌడ్ ,కుర్నా లక్ష్మి బాయి ,అనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ను ఘనంగా సత్కరించిన టైలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు



చిలుకా నగర్, మార్చి 25( వాస్తవ తెలంగాణ ): చిలుకా నగర్, ఉప్పల్ టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన చిలుకా నగర్ 7 వ డివిజన్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా టైలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజలకు నిస్వా-ర్థంగా సేవ చేసే రాజేష్ ముదిరాజ్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంతోషదాయకంగా ఉందన్నారు. అనంతరం ములకలపల్లి రాజేష్ మాట్లాడుతూ చిలుక నగర్ డివిజన్ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకానగర్, ఉప్పల్ టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్, ఉపాధ్యక్షులు సిద్దయ్య, శ్రీకాంత్, రామ్, బాలరాజ్, నాగేశ్వరరావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్ రెడ్డి నగర్ ఫెవికాల్ ఛాంపియన్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు





రామంతపూర్, మార్చి 25 ( వాస్తవ తెలంగాణ ): వెంకట్ రెడ్డి నగర్ ఫెవికాల్ ఛాంపియన్ క్లబ్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం క్లబ్ సభ్యులు అందరూ కలిసి హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హోలీ పండుగ అందరి జీవితాల్లో రంగుల మాయం కావాలని అందరి కష్టాలు తొలగిపోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చేల్లోజు ఎల్లాచారి,కోశాధికారి పడకంటి శేఖర్ చారి,ప్రధాన కార్యదర్శ మారేపు రవిచారి, పోలాస కనకచారి ,బెజ్జంకి రాజు చారి ,వేమునూరి వేణుచారి ,అనంతోజు శ్రీనివాస్ చారి, కేతోజు రాఘవులు, అందోజు ప్రవీణ్, వడ్ల శ్రీనివాస్, కూరెల్లి శ్రీకాంత్,ఫెవికాల్ ఇంచార్జ్ అజయ్ పిరోజ్, వెంకటాచారి,చంద్రమోహన్, రవి,శంకర్,శ్రీదర్, తదితరులు పాల్గొన్నారు

# హోలీ సంబరాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు మంచి కంటి రాజ వర్ధన్ గుప్తా



-ఉప్పల్ లో ఘనంగా హోలీ సంబరాలు

ఉప్పల్, మార్చి 25( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ పరిధిలోని సూర్య నగర్, అన్నపూర్ణ కాలనీ, లక్ష్మారెడ్డి కాలనీ, గణేష్ నగర్, సెవెన్ హిల్స్ కాలనీ, కావేరి నగర్, శ్రీనగర్, హనుమాన్ నగర్, బాలాజీ నగర్, ఆదర్శనగర్, భరత్ నగర్ తదితర కాలనీల్లో యువతీ-యువకులు, పిల్లలందరూ కలిసి హోలీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉప్పల్ బి ఆర్ ఎస్ నాయకులు, మణి కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంచి కంటి రాజ వర్ధన్ గుప్తా పిల్లలతో కలిసి హోలీ సంబరాలు పాల్గొన్నారు. సహజ సిద్ధమైన కలర్లు చల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు. పిల్లలందరూ కలిసి చేసిన డ్యాన్స్ అందర్నీ ఎంతగానో ఆకట్టుకుంది.ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులను, వివిధ రాజకీయ పార్టీల నేతలను స్థానిక ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# చంద్రబాబు పర్యటనపై సమీక్ష

(ఉదయగిరి) మార్చి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఈనెల 29వ తేదీన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఉదయగిరి నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా సోమవారం నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో నెల్లూరులోని ఆయన స్వగృహంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి పి చంచల బాబు యాదవ్ సమీక్షించారు.ఉదయగిరి నియోజకవర్గం లోని వింజమూరులో జరగనున్న పర్యటనకు సంబంధించి ముంస్తుస్తూ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సమీక్షలోఉదయగిరి మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి, ఎల్ సి రమణారెడ్డి కూడా ఉన్నారు.



# ఘనంగా అల్లు అర్జున్ అభిమానుల హోలీ సంబరాలు





**-డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డికి భువనగిరి టికెట్ కేటాయించాలి: గడ్డం రవి**

భువనగిరి, మార్చి 25 ( వాస్తవ తెలంగాణ ):భువనగిరి పార్లమెంట్ నియోజవర్గం బిబి నగర్ లో ఐకాన్ స్టార్ అల్లుఅర్జున్ అభిమానులు ఘనంగా హోలీ పండుగ జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అల్లుఅర్జున్ అభిమాన సంఘ రాష్ట్ర అద్యక్షులు గడ్డం రవి మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా హోలీ పండుగ జరుపుకోవడం జరిగింది. పుష్ప సినిమాకు గాను ఉత్తమ జాతీయ నటుడిగా అవార్డు రావడం చాలా సంతోషకరం అలాగే అల్లుఅర్జున్ మామ గారైన డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి నిస్వార్థ నాయకుడు ప్రజా సేవకుడు మచ్చలేని నాయకుడు అలాంటి వ్యక్తి నేటి రాజకీయాల్లో ఉండడం ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. ఎందుకంటే నేటి రాజకీయాల్లో స్వార్థం పెరిగిపోయింది డబ్బు సంపాదించాలి అధికారం సంపాదించాలి అనే సోయి తప్ప ప్రజలకు ఏం చేయాలని ఆలోచన ఎవరికీ లేదని, చంద్రశేఖర్ రెడ్డి లాంటి నాయకుడు గనుక ఎంపీ అయితే భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి అనేది శరవేగంగా జరుగుతుందని మేము విశ్వసిస్తున్నామని అన్నారు. ఆయనకు ప్రజలకు సేవ చేయాలనే స్వార్థం తప్ప మరే స్వార్థం లేదని అల్లు అర్జున్ మామ డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డికి భువనగిరి స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కేటాయించాలని గడ్డం రవి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా అల్లు అర్జున్ కూడ అంచలంచలుగా జాతీయ స్థాయికి ఎదిగి ఉత్తమ కథానాయకుడు అవార్డు పొందారు. అలాంటి వారికి మామగారైన చంద్రశేఖర్ రెడ్డి ని గెలిపించుకుంటే అల్లు అర్జున్ సం-హాయ సహకారాలు కూడా భువనగిరి పార్లమెంటు ప్రజలకు ఉ-ంటాయని, రాజకీయాల్లో లేనప్పుడే ఆయన ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు ప్రతి గ్రామంలో కూడా మహిళా సాధికారత కోసం తోడ్పడ్డారు. గ్రామ గ్రామానికి వెళ్లి చదువు యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. యువత, ఆడపిల్లలు చెడు దారి పట్టకుండా చదువు వైపు మళ్లించేందుకు కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేశారు.అలాంటి వ్యక్తి కనుక రాజకీయాల్లో ఉంటే ప్రభుత్వం సహకారంతో మరింత ప్రజాసేవ చేసి పేద ప్రజలకు అండగా నిలుస్తాడు. అందుకే మేమంతా కూడా కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి కి మద్దతు తెలుపుతున్నామని వెల్లడించారు.

# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి ల పరామర్శ





ఉప్పల్, మార్చి 25 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఈర్షద్ ఖాన్ తాత ఇబ్రహీం అబ్ ఖాన్ రామాంతాపూర్లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో సర్జరీ చేయించుకున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు డాక్టర్లతో మాట్లాడిన ఎమ్మెల్యే, నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు.

# సంక్షేమాన్ని అందుకున్న ప్రతి ఒక్కరూ జగన్ కు తోడుగా నిలవాలి





**ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు ఓటుతో జవాబు చెప్పాలి.**
**మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి**
**కృష్ణాపురం, బెడుసుపల్లిలో రచ్చబండ కార్యక్రమం.**

మర్రిపాడు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ): రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని అందచేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి రానున్న 2024 ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తోడుగా నిలిచి మళ్లీ ఆయనను ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేసుకోవాలని నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి అన్నారు.సోమవారం సాయంత్రం మర్రిపాడు మండలం బెడుసుపల్లి, కృష్ణాపురం గ్రామాల్లోని పలు కాలనీల్లో ప్రజలతో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ ముక్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన 58 నెలల కాలంలో జగన్ మోహన్ రెడ్డి ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని అందించారన్నారు. సంక్షేమాన్ని అందుకున్న ప్రతి ఒక్కరూ ఆయనను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతిపక్షాలు పచ్చమీడియా సహకారంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అవాస్తవ ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని, ప్రజలకు సంక్షేమాన్ని అందచేయలేదని అంటున్నారని అన్నారు. ప్రతి రోజు జగన్ మోహన్ రెడ్డిపై బురద చల్లే విధంగా మాట్లాడుతూ ప్రజలు వాటిని నమ్మాలంటూ ప్రచారాలు చేస్తున్నారని, వారు చేస్తున్న ప్రచారాలు ఏది నిజం కాదన్న విషయం సంక్షేమ పథకాలను అందుకున్న ప్రతి ఒక్కరికి తెలుసునన్నారు. ఆనాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా ఫీజు రీయంబర్స్ మెంట్ పథకాన్ని తీసుకురావడంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం ఉన్నత చదువులు చదివి అభివృద్ధిలోకి వచ్చిన విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. అదే విధంగా సంక్షేమ ముఖ్యమంత్రి పాలనలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సామాజిక పించన్లు అందచేశారని, విద్యావ్యవస్థలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టి అందరూ చదువుకునేలా ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు గ్రామస్తులే ముందుకు రావాలని, సమస్య ఉన్నప్పుడు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నో గ్రామాల్లో ప్రజలు తెలుపుతున్న సమస్యలను ప్రజాప్రతినిధులు పరిష్కరిస్తూ వస్తున్నారని అన్నారు. మన ప్రాంతంలో సస్యశ్యామలం అయ్యేందుకు హైలెవల్ కెనాల్ పనులు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, రానున్న 3, 4 సంవత్సరాలల్లో ప్రతి ఎకరాకు సాగునీరు అంది ఈ ప్రాంతం సస్యశ్యామలవుతుందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను అందుకున్న ప్రతి ఒక్కరూ ఆలోచించి ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలని, మీ ఇంట్లో సంక్షేమం జరిగితేనే ఓటు వేయాలని జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు కోరుతున్నారని, ఆయనను గెలిపించాలంటే ఆయన సారథ్యంలో ఇక్కడ పోటిలో నిలబెడుతున్న అభ్యర్థులను గెలిపించాలని సూచించారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 27వ తేది నుంచి మేమంతా సిద్దం పేరుతో బస్సు యాత్రకు సిద్దమయ్యారని, ఎన్నికల ప్రచారం 21 రోజుల పాటు ఇచ్చాపురం నుంచి ఇడుపులపాయ వరకు కొనసాగుతుందని, సంక్షేమం అందుకున్న ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సిద్దంగా ఉండాలని అన్నారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యునిగా వీ విజయసాయిరెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గంలో శా-సనసభ్యునిగా మేకపాటి విక్రమ్ రెడ్డిలు రానున్న ఎన్నికల్లో పోటి చేస్తున్నారని, వారిని అత్యధిక మెజారిటితో గెలిపిస్తే మన ప్రాంత అభివృద్ధి కోసం మళ్లీ ముఖ్యమంత్రితో మాట్లాడి నిధులు మంజూరు చేయించి మన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుని ఎంపీ, ఎమ్మెల్యేలను గెలిపించుకునేందుకు ఫ్యాన్ గుర్తుకుపై ఓటు వేయాలన్నారు.

# అబ్బో వర ప్రసాద్ గట్టోడే తనేంటో చూపించిన గూడూరు ఎమ్మెల్యే

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):గూడూరు వైసీపి సిట్టింగ్ ఎమ్మెల్యే వర ప్రసాద్ తనేంటో చేతల్లో చూపించి అందరికీ దిమ్మతిరిగే సమాధానమిచ్చారు. నియోజకవర్గంలో అందరితో సరదాగా%ొా% కలుపుగోలు ఉంటూ%ొా% ఆయనేదోలే%ొా% అనే విధంగా ఉండేవారు. పరిపాలన విషయంలో కఠినంగానే ఉండే వర ప్రసాద్%ొా% ప్రజలతో మాత్రం కలుపుగోలుగానే ఉంటూ వచ్చారు. వైసీపి అధిష్ఠానంతో పాటూ నియోజకవర్గంలోని వైసీపి నేతలు కూడా ఆయన్ను పెద్దగా పట్టించుకోలేదు. అయితే ఈ దఫా టికెట్ లేదు అనే సంకేతాలు మాత్రం వైసీపి అధిష్ఠానం ముందే ఇచ్చేసింది. ఇక అందరూ వర ప్రసాద్ పని అయిపోయిందని, ఆయన రాజకీయ జీవితం ముగిసిపోయిందని భావించారు. సరిగ్గా అదే సమయంలో వర ప్రసాద్ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను కలిసి తిరుపతి టికెట్ కోరారు. అయితే పవన్ కళ్యాణ్ తిరుపతి పార్లమెంటు టికెట్ జనసేన తీసుకోవడం లేదని స్పష్టం చేసేశారు. అదే తరుణంలో పొత్తుల్లో భాగంగా తిరుపతి పార్లమెంటు స్థానాన్ని బిజేపికి కేటాయించారు. బిజేపి ఖరారయిందని నిర్ధారణ కాగానే రంగంలోకి దిగిన వర ప్రసాద్ తన రాజకీయ అనుభవానికి పనిబెట్టారు. కట్ చేస్తే ఆదివారం ఉదయం ఢిల్లీలో బిజేపి కండువా కప్పుకున్నారు. సాయంత్రం ఆయన్ను తిరుపతి పార్లమెంటు అభ్యర్థిగా బిజేపి ప్రకటించింది. దీన్ని చూసిన కొందరు రాజకీయ నేతలు ముక్కున వేలేసుకున్నారు. ఆయనేదోలే అనుకుంటే ఇదేంట్రా బాబు అని చర్చించుకుంటున్నారు. వర ప్రసాద్ కు ఢిల్లీ స్థాయిలో లాబీ ఉందా అని చెవులు కొరుక్కుంటున్నారు. ఎవరి ద్వారా బిజేపిలో చేరారు అని



ఆరా తీస్తున్నారు. తిరుపతి బిజేపి ఎంపి అభ్యర్థిగా వర ప్రసాద్ పేరు ఖరారు కావడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తమిళనాడు క్యాడర్ లో ఐఏఎస్ అధికారిగా పనిచేసిన వర ప్రసాద్ 2009 లో ఉద్యోగానికి స్వచ్ఛంధంగా రాజీనామా చేసి ప్రజారాజ్యం పార్టీలో చేరారు. ఆ పార్టీ నుండి 2009లో తిరుపతి ఎంపి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తర్వాత 2014లో వైసీపిలో చేరి అదే స్థానం నుండి పోటీ చేసి ఎంపిగా విజయం సాధించారు. తర్వాత 2019 ఎన్నికల్లో గూడూరు అసెంబ్లీ నుండి పోటీ చేసి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. త్వరలో జరిగే ఎన్నికల నేపద్యంలో వైసీపి టికెట్ నిరాకరించడంతో బిజేపిలో చేరిన వర ప్రసాద్%ొా% తిరుపతి పార్లమెంటు టికెట్ ను దక్కించుకుని మరో సారి ఎంపి అభ్యర్థిగా బరిలో దిగనున్నారు. తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. మొత్తానికి వర ప్రసాద్ కేవలం ఒకే ఒక్క రోజులో బిజేపిలో చేరడం, టికెట్ ను సాధించడం అంటే మామూలు విషయం కాదనే చెప్పాలి.

# వైభవంగా ఉస్తాద్ బాబా గంధ మహోత్సవం

ఏ ఎస్ పేట ( వాస్తవ తెలంగాణ ప్రతినిధి హరికృష్ణ ) మండల



కేంద్రమైన ఏఎస్ పేట (రహమతాబాద్) లో వెలసి ఉన్న హజ్రత్ మీర్జా మహమ్మద్ హుస్సేన్ బేగ్ ఉరఫ్ ఉస్తాద్ బాబా స్వాముల వారి గంధమహోత్సవం ఆదివారం రాత్రికి అంగరంగ వైభవంగా నిర్వహించారు గంధమును ఉస్తాద్ బాబా మంజిల్ నుండి ఊరేగింపుగా భక్తి కీర్తనలు, ఫకీరుల జరబులు, బ్యాండ్ మేళాలు, బాణాసంచా కాలుస్తూ మొదటగా స్థానిక పెద్ద దర్గా ఖాజా నాయబ్ రసూల్ స్వాముల వారికి గంధమును ఎక్కించి అనంతరం ఫక్రుద్దీన్ బాబా దర్గాలో గంధం ఎక్కించారు అక్కడినుండి ఉస్తాద్ బాబా దర్గాకు చేరుకొని గంధమును బాబా సమాధులకు లేపనం చేసి ప్రత్యేక సలాములు పాడి ప్రార్ధనలు చేసి దువా చేశారు అనంతరం భక్తులకు గంధ ప్రసాదాలు పంచిపెట్టారు ఈ గంధమహోత్సవ కార్యక్రమాలు దర్గా సజ్జాద నషీన్ ఎం అబ్బాస్ అలీ బేగ్, మేనేజ్మెంట్ మొహమ్మద్ రహమత్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించారు గంధ మహోత్సవానికి అతిధులుగా పెద్ద దర్గా సాని సజ్జాద నషీన్ ఎస్ జి ఎన్ జునేద్ పాషా, హజ్రత్ మౌలానా ఖారి షా మొహమ్మద్ తాజుద్దీన్ అల్ ఉమర్ పాషా సజ్జద నసీన్ దర్గా షా రఫీఉద్దీన్ ఖందారి, యాకూబ్ ఖాద్రి కాజీపేట, సూఫీ బాబా, ఎస్ జి ఎన్ ఫయాజ్ అహ్మద్ హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ఉస్తాద్ బాబా కుమారులు హాఫీస్ ఇబ్రహీం బేగ్,రహమతుల్లా బేగ్,హబీబుల్లా బేగ్, ఆషీఖానే ఉస్తాద్ బాబా రహీం, రావూఫ్, అఫ్జల్, ఇబ్రహీం, మునీం,జాకీర్ పెద్ద ఎత్తున స్థానికులు భక్తులు పాల్గొన్నారు.

# వరుడిని ఆశీర్వదించిన మాజీ ఎంపీ మేకపాటి

మర్రిపాడు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):మర్రిపాడు మండలం పడమటినాయుడుపల్లికి చెందిన మన్నె వెంకటేశ్వరరెడ్డి కుమారుడు మన్నెం వరుణ్ కుమార్ రెడ్డి వివాహ నలుగు కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి హాజరై నూతన వరుడిని ఆశీర్వదించారు.పడమటినాయుడుపల్లిలో జరిగిన నలుగు కార్యక్రమానికి మర్రిపాడు మండల ప్రజాప్రతినిధలు, నాయకులతో కలసి హాజరైన మాజీ ఎంపీ మేకపాటి వరుడిని ఆశీర్వదించి కుటుంబసభ్యులకు శుభాభినందనలు తెలిపారు.



## ఉదయగిరి మండలంలో 9000 మెజారిటీ కావాలి మేకపాటి

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉదయగిరి మండలంలోవైఎస్సార్సీపీకి 9000 వేలు మెజారిటీ రావాలని వైఎస్సార్సీపీ ఉదయగిరి అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలిపారు సోమవారం ఉదయగిరిలోని పార్టీ కార్యాలయంలో ఆయన మండల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ బేధాభిప్రాయాలు విడిచి గెలుపుకు కృషి చేయాలని కోరారు



# రామలయానికి విరాళం అన్నదానం

### మన్నేటికి గ్రామస్తుల ఘన స్వాగతం



ఉదయగిరి మార్చి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల పరిధిలోని గంగులవారి చెరువు పల్లి పంచాయతీ సంజీవరాజు పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయం ప్రారంభం సందర్భంగా మన ఫౌండేషన్ అధ్యక్షులు, ఉదయగిరి మాజీ ఏ ఎం సి ఛైర్మెన్ మన్నేటి వెంకట రెడ్డి విరాళం తో పాటు అన్నదానం ఏర్పాటు చేశారు. సోమవారం ఆయన సంజీవరాజు పల్లి గ్రామానికి చేరుకోగానే గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. నూతన ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామస్తులు మన్నేటి వెంకటరెడ్డి ని శాలువా, పూలమాల తో సత్కరించారు.ఈ సందర్భంగా మన్నేటి వెంకట రెడ్డి మాట్లాడుతూ మన ఫౌండేషన్ ద్వారా ఎన్నో సామాజిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్నామని ఎవరికీ ఎలాంటి అవసరం ఉన్నా మన ఫౌండేషన్ దృష్టికి తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉదయగిరి మాజీ శాసన సభ్యులు కంభం విజయరామిరెడ్డి దంపతులు కూడా పాల్గొన్నారు.

# సామాన్యమైన యువకులు రాజకీయాల్లోకి

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఉదయగిరి శివాలయం దగ్గర హోలీ పండగ పురస్కరించుకొని ప్రెస్ మీట్ జరపడం జరిగింది ఈ ప్రెస్ మీట్ లో గత ఐదు సంవత్సరాలుగా వివేకానంద యూత్ చేసినటువంటి పనులను చెబుతూ ఈ యొక్క ఉదయగిరి నియోజకవర్గ యొక్క సామాజి వెనుకబాటును సామాజిక పరిస్థితుల్ని దిగజారిపోయినటువంటి ప్రజల దినస్థితిని వలస బాట పట్టిన ప్రజల ఆర్తనాధాల్ని దృష్టిలోకి తెస్తూ వివేకానంద యూత్ అభివృద్ధి కోసం ఒక సమర శంఖం పూరించింది ఈ యొక్క అభివృద్ధి నినాదంతో ఒక అజెండ రూపకల్పన చేసి భవిష్యత్తులో రెండు మూడు నియోజకవర్గాల్లో వివేకానంద యువ నాయకులు నామినేషన్ వేసి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు ముందుకు రావడం అనేది జరుగుతా ఉంది ఈ బలమైన ఉద్దేశం బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆకాంక్షతో ఈ యొక్క ప్రెస్ మీట్ అనేది హోలీ పండుగ సందర్భంగా మన ఉదయగిరి



నియోజకవర్గం జనాలకి తెలియపరచడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఉదయగిరి యొక్క చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాలను యువకులు స్టేట్ జనరల్ సెక్రెటరీ ఆవుల భూపతి రాజు లీగల్ సెల్ నంబూరు సురేష్ ఉదయగిరి నియోజకవర్గం ఇన్చార్జి నాగరాజు తదితరులు యువకులు పాల్గొన్నారు

# వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల రాజకీయ చక్రబంధంలో విలవిలలాడుతున్న టీడీపీ.

**100 మంది క్రైస్తవ సోదరులు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల సమక్షంలో చేరిక.**

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ): ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్దీ నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్న ఆదాల ప్రభాకర్ రెడ్డి పన్నుతున్న రాజకీయ వ్యూహాలతో రూరల్ తెలుగుదేశం పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతుంది. రాజకీయ అపర చాణుక్యులుగా పేరున్న ఆదాల ప్రభాకర్ రెడ్డి పన్నిన రాజకీయ చక్రబంధంలో తెలుగుదేశం పార్టీ చిక్కుకొని విలవిలలాడుతుంది. పూట ఒక్క వర్గం వారు అభివృద్ధి ప్రదాత ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో స్వచ్ఛందంగా వైసీపీలో చేరుతున్నారు. రేపు ఏ వర్గం వారు చేరుతారా అనేది సర్వత్ర ఆసక్తి నెలకొంది. నెల్లూరు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కార్యాలయంలో 24వ డివిజన్ కనపర్తిపాడు గ్రామం నుండి వంద మంది క్రైస్తవ సోదరులు నెల్లూరు రూరల్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ సీపీలో చేరారు. జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ దాసరి రాజేష్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య ప్రోత్సాహంతో, 24వ డివిజన్ ఇన్చార్జ్ లు నీళ్ల సునీల్ యాదవ్ ఉడత మురళీ యాదవ్, ఇసనాక సురేందర్ రెడ్ల సహకారంతో 100 మంది క్రైస్తవ సోదరులు వైసీపీలో చేరారు.



నెల్లూరు రూరల్ అభివృద్ధిని ఆకాంక్షించి స్వచ్ఛందంగా పార్టీలో చేరిన క్రైస్తవ సోదరులకు వైస్సార్సీపీ కండువా కప్పి నెల్లూరు రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, ఉదయగిరి నరసింహులు గౌడ్, లేబూరు పరమేశ్వర్ రెడ్డి, మాదా బాబు, బెల్లంకొండ వెంకయ్య వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి ఘన సన్మానం.

నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా నెల్లూరు 14వ డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో భారీ సన్మాన సభ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయి రెడ్డి, సిటీ అభ్యర్థి ఖలీల్ అహ్మద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా బాలాజీ నగర్ నుంచి వికాస్ హై స్కూల్ వరకు పెద్ద ఎత్తున యువతతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వికాస్ హైస్కూల్ మైదానంలో జిల్లా అధ్యక్షులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని..విజయ సాయి రెడ్డి ఖలీల్ అహ్మద్ ,కార్పొరేటర్ కర్తం ప్రతాపరెడ్డి గజమాలతో సన్మానించారు ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి మాట్లాడుతూపర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి %హ=జూ% జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.చంద్రశేఖర్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ఎంతో చొరవ చూపారని.. అతి తక్కువ సమయంలోనే వైయస్ జగన్మోహన్ రెడ్డి గారితో సన్నిహితంగా మెలిగారని తెలిపారు.భవిష్యత్తులో పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని.. దేవుని ఆశీస్సులు ఆయన మెండుగా ఉండాలన్నారు.సిటీ అభ్యర్థి ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ. జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు మంచి మనిషి.. ప్రజలకు సహాయపడే వ్యక్తి అని తెలిపారు విజయసాయి రెడ్డి గారు చంద్రశేఖర్ రెడ్డి లాంటి



నాయకులు ఈ ఎన్నికల్లో తన పక్కన ఉండడం.. తన అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తనకు ఏ పని అప్పగించిన పూర్తి అంకితభావంతో చేయడం మొదటినుంచి అలవాటని పేర్కొన్నారు.లి తాను రాజకీయాల్లోకి వస్తానని ఎన్నడూ అనుకోలేదని.. జగన్మోహన్ రెడ్డి గారు అనుకోకుండా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయమని చెప్పడం. తాను పోటీ చేయడం గెలుపొందడం జరిగిందని అన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించి ఎలాంటి సమస్యనైనా జగన్మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్తే. తప్పక పరిష్కరిస్తారని అన్నారు 2024 ఎన్నికల్లో నెల్లూరు సిటీ అభ్యర్థి ఖలీల్ అహ్మద్ గారిని , నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయి రెడ్డిని గెలిపించుకుని..జగన్మోహన్ రెడ్డి ని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఆదాల వర్సెస్ కోటంరెడ్డి నువ్వా నేనా? అందరి చూపు నెల్లూరు రూరల్ వైపు



నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):నియోజకవర్గాల పునరవిభజనలో భాగంగా 2009లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఏర్పడింది. అందులో భాగంగా నెల్లూరు, సర్వేపల్లి, రాపూర్ నియోజకవర్గాల్లోని ప్రాంతాలను కలుపుకొని కొత్తగా ఈ నియోజకవర్గాన్ని ఏర్పాటు చేసినారు. నెల్లూరు నగరంతో పాటు రూరల్ మండలంలోని పంచాయతీలోనూ ఈ నియోజకవర్గం విస్తరించి ఉంది. ఉద్యోగులు, వ్యాపారులు, కూలీలు, రైతులు ఎక్కువగా ఈ నియోజకవర్గంలో ఉన్నారు. ప్రస్తుతం జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రముఖ పారిశ్రామికవేత్త ఇప్పటివరకు ప్రత్యక్ష రాజకీయాల్లో ఓటమి ఎరుగని నాయకుడు నిన్నటివరకు నెల్లూరు పార్లమెంట్ మెంబెరుగా ఉన్నటువంటి వ్యక్తి ఆదాల ప్రభాకర్ రెడ్డి అధికార పార్టీ వై ఎస్ ఆర్ సి పి తరుపున రూరల్ అభ్యర్థిగా బరిలో ఉండగా సిట్టింగ్ శాసనసభ్యులు 2019 ఎన్నికల్లో వై ఎస్ ఆర్ సి పి టికెట్ పై గెలుపొంది సంవత్సరం కిందట ఆ పార్టీ పై తిరగబడి పార్టీ సస్పెండ్ చేసిన అనంతరం తెలుగుదేశం పార్టీలో చేరి ఈ ఎన్నికల్లో టి డి పి తరుపున బరిలో ఉన్నారు. నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గంలోని జిల్లాలోని ప్రజలంతా ఆసక్తికరంగా ఈ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారా అని చర్చించుకుంటున్నారు. జరగబోయే ఈ ఎన్నికల్లో ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని పది నియోజకవర్గల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రసవత్తరమైన పోటీ జరగనుంది. ఎన్నికలకు నగారా మోగింది ఇరు పార్టీలు అభ్యర్థులను ఖరారు చేసారు. నామినేషన్ కూడా ఇంకా వేయలేదు ఇప్పటికే నువ్వా నేనా అని తలపడుతున్నారు. ఇరు పార్టీలనుండి రాజకీయ చేరికలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇక పోతే 2009లో తొలిసారి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున ఆనం వివేకానంద రెడ్డి విజయం సాధించారు. ఆ తరువాత 2014, 2019లో వై సి పి తరుపున కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విజయం సాధించారు. జిల్లా నలుమూలలనుంచి అనేకమంది నెల్లూరుకి వచ్చి రూరల్ నియోజకవర్గ పరిధిలో స్థిరపడ్డారు దీంతో ఈ నియోజకవర్గంలో రాజకీయ చైతన్యం ఎక్కువగా కనిపిస్తుంది. ప్రస్తుతం రెండు సార్లు ఎమ్ ఎల్ ఏ గా గెలిచిన శ్రీధర్ రెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి చేయలేదన్న విమర్శ ప్రజల్లో ఉంది. ఎంపీ గా ఉన్న ఆదాల ప్రభాకర్ రెడ్డి గత ఎన్నికల్లో టిడిపి రూరల్ అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించి ఆ పార్టీ తరుపున విస్తృతంగా ప్రచారం కూడా చేశారు. చివరి నిమిషంలో ఆ పార్టీకి గుడ్ బై చెప్పి వై ఎస్ ఆర్ సి పి లో చేరి పార్లమెంట్ అభ్యర్థిగా గెలుపొందారు. ఇప్పుడు అదే పార్టీ నుంచి రూరల్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో పరిచయాలు ఉన్నప్పటికీ అటుపక్క వై ఎస్ ఆర్ సి పి తరుపున రెండు పర్యాయములు ఎంఎల్ ఏ గా గెలిచి ఇప్పుడు టి డి పి తరుపున బరిలో ఉన్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ ఇద్దరు హేమాహేమీల మధ్య ఎన్నికలు రసవత్తరంగా జరగనున్నాయి. నెల్లూరు రూరల్ ప్రజలు ఎవరు అభ్యర్థిని గెలిపించుకుంటారో కాలమే నిర్ణయించాలి మరి.



# ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : బాపట్ల పట్టణ పరిధిలో గల విజయలక్ష్మీ పురం 31 వార్డులో గల అక్సా మసీదు1, నందు ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు బాపట్ల టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే మసీదు అభివృద్ధి పనులను ప్రారంభిస్తానని ఆయన హామీ ఇచ్చారు, వారి సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ముస్లిం సోదరుల అభివృద్ధికి, బాపట్ల నియోజకవర్గ అభివృద్ధికి ఎప్పుడూ ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మసీద్ ప్రెసిడెంట్ అల్లాహ్ భక్షీ, సెక్రటరీ ఖయ్యూం, వైస్ ప్రెసిడెంట్ షేక్ కరిముల్లా, జాయింట్ సెక్రటరీ షరీఫ్, షేక్ హనీఫ్ , సయ్యద్ అమీర్ ఎక్కలదేవి నాగరాజు మాజీ కౌన్సిలర్ (తేదేపా )తదితరులు పాల్గొన్నారు

# వేడుకగా జననేత మేకపాటి అభినవ్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :గత 40 సంవత్సరాలు గా ఉదయగిరి నియోజకవర్గం ప్రజానికం భాధ్యత గా భావించి సేవ చేస్తున్న మేకపాటి కుటుంబం లో యువనేత నా కుటుంబం ని నమ్ముకున్న ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి కి మరింత పాటు పడాలని తలచి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేయనున్న మేకపాటి రాజగోపాల్ రెడ్డి గారికి చేదోడువాదోడుగా ఉన్నా నిత్యం తన తండ్రి గెలుపు ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి కి అహర్నిశలు కృషి చేస్తున్న మన ప్రియ-ంతమ ఉదయగిరి నియోజకవర్గం యువనేత భవిష్యత్తు తరాల ఆశాకిరణం మేకపాటి అభినవ్ రెడ్డి గారి జన్మదినం సందర్భంగా సోమవారం మండల కేంద్రమైన దుత్తలూరు లోని నియోజకవర్గం పార్టీ కార్యాలయం మరియు నియోజకవర్గం కేంద్రమైన ఉదయగిరిలో పార్టీ ప్రధాన కార్యాలయాలలో మేకపాటి కుటుంబం అభిమానులు నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేక్ లను ప్రియతమ ఉదయగిరి



నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి గారు కట్ చేశారు...మేకపాటి అభినవ్ రెడ్డి జన్మదినం సందర్భంగా అభిమానులు ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు.

# దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలి.

ప్రత్యేక ఇఫ్తార్ ప్రార్థనల్లో పాల్గొన్న మాజీ ఎంపీ మేకపాటి.





మర్రిపాడు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం మర్రిపాడు మండలం కృష్ణాపురం బీసీకాలనీలోని మసీదులో ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లీం సోదరులతో కలసి నిర్వహించిన ప్రత్యేక దువా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదరసోదరీమణులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్టగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని తెలియజేశారు. సర్వమానవాళికి అల్లా రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని, ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తారని, సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంటుందని తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు

# జాతీయ క్షయ వ్యాధి దినోత్సవం లో భాగంగా అవార్డు గ్రహీతలకు సన్మానం

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ఈరోజు నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఉత్తమ అవార్డులు గ్రహించిన గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఎం స్వాతి, ఉ దయగిరి 1సచివాలయం ఏఎన్ఎం ,ఎండి మన్సూర్ అలీ ,మగ ఆరోగ్య సహాయకులు ,అంకమ్మ ఆశా కార్యకర్త లు జిల్లా క్షయ,లెప్రసీ మరియుఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ ఖాదర్ వలీ చేతులమీదుగా అవార్డు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి వైద్యాధికారులు, పరివేక్షక సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు



తెలియజేశారు.

# ఉదయగిరి నియోజకవర్గం ప్రజలందరికీ హెూళీ శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ కూటమి అభ్యర్థి కాకర్ల సురేష్

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి నియోజకవర్గం ప్రజలందరికీ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి కూటమి అభ్యర్థి,కాకర్ల ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ హెూళీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, ఆప్యాయత, సంతోషాల హరివిల్లుగా,శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే హెూళీ రంగుల పండుగను అందరూ ఆనందంగా, సహజ సిద్ధమైన రంగులతో సాంప్రదాయ పద్ధతులతో ఈ రంగుల పండుగను సంతోషంగా జరుపుకోవాలని,హెూళీ అందరి కుటుంబాల్లో సప్తవర్ణ రంగుల శోభను నింపుతాయని,కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సమైక్యతను చాటిచెప్పే ఈ పండుగ దేశమంతటా కొత్త మార్పుకు శ్రీకారం చుడుతుందన్నారు.ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా త్వరలోనే అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చే కొత్త ప్రజాస్వామ్య వాతావరణం వెల్లివిరిస్తుందనే ఆశాభావమును కాకర్ల సురేష్ వ్యక్తం చేశారు.





# రేపు బి ఆర్.ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ఈనెల 26వ తేదీన ఉదయం 11 గంటలకు పోతిరెడ్డిపల్లి లోని బిఎస్సార్ గార్డెన్ లో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మాజీ మంత్రి హరీష్ రావు. పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, హాజరవుతారని చెప్పారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు హాజ-రుకావాలని కోరారు.

# అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా అన్నదాన వితరణ

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి : ఉత్తర నక్షత్రాన సోమవారం శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా, మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ చౌరస్తాలో శ్రీధర్మశాస్త్ర సేవా సమాజం ఆధ్వర్యంలో, జంగాల శ్రీరామ్ యాదవ్, శ్రీ ధర్మశాస్త్ర సేవా సమాజం సభ్యులు ఉదారి సత్యనారాయణ యాదవ్, కుమ్మరి రాజు, సక్కురి భాస్కరరావు, రవికుమార్, వెంకటేష్ ,విగ్నేష్ గౌడ్, గోల్డ్ శీను, రవికుమార్ ముదిరాజ్, అశోక్ ముదిరాజ్ లా సహకారంతో అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సమాజం ప్రతినిధులు,ఉదారి సత్యనారాయణ యాదవ్, కుమ్మరి రాజు సత్యనారాయణ, రవికుమార్, వెంకటేష్ , అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఉదారి సత్యనారాయణ యాదవ్,కుమ్మరి రాజు, సత్యనారాయణ, రవికుమార్, వెంకటేష్, వెంకటరమణ, విగ్నేశ్వర్ గౌడ్, సురేష్, శ్రీధర్, జనగే అశోక్ , అప్పాల శ్రీనివాస్, మధు గౌడ్, నాగరాజ్, తో పాటు



మానవసేవే మాధవసేవ ప్రతినిధులు కృష్ణ, మహేష్ , జగన్, సతీష్ , తదితరులు పాల్గొన్నారు.

# రాబోయేది ఉమ్మడి ప్రభుత్వం కాకర్ల

ఉదయగిరి మార్చి వాస్తవ తెలంగాణ ప్రతినిధి:ఆంధ్రప్రదేశ్ లో రాబోయేది ఉమ్మడి ప్రభుత్వమని భారతీయ జనతా పార్టీ, జనసేన, తెలుగుదేశంఒక ఉమ్మడి కుటుంబంలా కలిసిఉదయగిరి నియోజకవర్గ సమస్యలు పరిష్కరించుకునేందుకు కృషి చేద్దామనితెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థికాకర్ల సురేష్



పిలుపునిచ్చారు.సోమవారం భారతీయ జనతా పార్టీ జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తనను కలిసేందుకు ఎలాంటి అడ్డుగోడలు ఉండబోవని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ప్రజా సమస్యల పరిష్కారాన్ని అత్యంత తొందరగా చేపడతానని అన్నారు. నేను బయట నుంచి వచ్చానని మళ్లీ విదేశాలకు వెళ్లిపోతానని ప్రత్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ప్రచారం చేస్తున్నారని కొన్ని అభ్యంతరకర పదాలు కూడా వాడుతున్నారని అది కరెక్ట్ కాదని ఆయన హితవు పలికారు. రాజకీయాల్లో ప్రత్యర్థుల పట్ల విమర్శలు ఉంటాయని కుటుంబాల జోలికి మాత్రం వెళ్లకూడదని అలాగని వ్యక్తిగత విమర్శలు కూడా తగవని ఆయన సూచించారు. తనకు ఎలాంటి వ్యాపారాలు లేవని ఈ ప్రాంతం నుంచి వలస వెళ్లే అన్ని కుటుంబాల లాగే మెరుగైన జీవితం కోసం వలస వెళ్లామని సంపాదించుకుని తిరిగి పుట్టిన ప్రాంతానికి చేరుకున్నామని ప్రజాసేవ తప్ప వేరే వ్యాపకం లేదని ఆయన స్పష్టం చేశారు. కేవలం కుటుంబ డబ్బులతో అభివృద్ధి అన్నిచోట్ల చేయలేమని అధికారం తోడైతే అందరికీ న్యాయం చేయవచ్చని నియోజకవర్గ సమస్యలు పరిష్కరించుకోవచ్చని రాజకీయంలోకి రావడం జరిగింది అని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ఈరోజు ప్రపంచ బ్రాండ్ అయ్యారని రాష్ట్రంలో ఎవరు ముఖ్యమంత్రి అయితే యువత భవిష్యత్తు బాగుపడుతుందో య-ంవకులు ఆలోచించుకోవాలని ఆయన సూచించారు.చంద్రబాబు నాయుడు వల్లే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు.

భారతీయ జనతా పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసే ఉమ్మడి అభ్యర్థి సురేష్ గెలుపుకు కారణం అవ్వాలని అత్యధిక మెజారిటీతో గెలుపొందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గబి జే పి నాయకులు మడమాల సురేష్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత బిజెపి కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలని అలాగే మౌలిక వసతులైన రోడ్లు, నిరుద్యోగ యువత పై ప్రధాన దృష్టి సారించాలని సూచించారు. మన ఫౌండేషన్ చైర్మన్, మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి మాట్లాడుతూ కాకర్ల సురేష్ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తామని అలాగే బిజెపి జనసేన కార్యకర్తల తో కలిసిముందుకు వెళ్తామని అన్నారు.కార్యక్రమ అనంతరం జనసేన తెలుగుదేశం పార్టీ బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ ను శాలువాలు పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భారతీ-య జనతా పార్టీ నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జులు రంగారావు ఉదయగిరి బిజెపి మండల కన్వీనర్ వెంకటస్వామి నాయుడు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం జరిగింది సీనియర్ నాయకులుజిల్లా నాయకులు కార్యవర్గ సభ్యులుతదితరులు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ ఆధ్వర్యం ఘనంగా హెూళీ వేడుకలు





సదాశివపేట వాస్తువ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా :హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ ఆధ్వర్యంలో హెూళీ సంబరాలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు రాహుల్ మాట్లాడుతూ మన జీవితంలోని సంతోషం, ఆనందం మరియు అద్భుతమైన భావ స్రవంతులకు ప్రతీక రంగుల పండగ హెూళీ అని, ప్రతీ ఒక్కరి జీవితాల్లో ప్రేమ, సామరస్యం, సంతోషాన్ని తీసుకోరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గణేష్, అఖిల్, రాహుల్, మహేష్, శ్రీకాంత్, పన్ను, తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేట పట్టణ ప్రజలకు హెూళీ శుభాకాంక్షలు

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా: సదాశివపేట పట్టణంలో ఓదుల మాణిక్ రావు ఆధ్వర్యంలో హెూళీ వేడుకలు సోమవారం నిర్వహించారు ప్రభు మందిర్ కాలిని రంగులు చల్లి హెూళీ శుభాకాంక్షలు చెప్పారు హెూళీ పండగ అంటే రంగుల చల్లుకుంటే ఆనందంగా ఉంటుందని తెలిపారు ఇలాంటప్పుడు చిన్నల్లు పెద్దలు పిల్లలు పెద్ద వయసు వారు కూడా పాల్గొన్నారు బిజెపి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# సంగారెడ్డి జిల్లాలో వారంలో కోట్ల రూపాయలు ఖర్చు చేసేది ఎలా

వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి సంగారెడ్డి :ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు ప్రభుత్వం ఇచ్చే నిధులు ఆర్థిక సంవత్సరం ముగింపులో విడుదల చేయడంపై విమర్శలు వెల్లవెత్తుతున్నాయి. నిధులను విద్యా సంవత్సరం మధ్యలో విడుదల చేయాల్సిన ఉన్న పాఠశాలల మూతపడే ముందు విడుదల చేసింది. శనివారం నిధులను విడుదల చేసిన ప్రభుత్వం ఈ నెలాఖరులోగా ఖర్చు చేయాలని ఆదేశాలు జారీ చేసింది లేకపోతే నిధులు వెనక్కి తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వం చేసినటువంటి పనులకు ఉన్నతటువంటి అధికారులు సతమతమవుతున్నారు. మూతపడే ముందు ప్రభుత్వం విడుదల చేసిన నిధులను వారంలో పూల ముగియమంటే ఎలా చేసేది తెలియక తల పట్టుకొని ఉపాధ్యాయులు ఉన్నత అధికారులు తల పట్టుకుంటున్నారు. పాఠశాల నిర్వహణ బాధ్యత ఉంటే ప్రభుత్వం మొదలే విడుదల చేయాలని ప్రజలు వెల్లడిస్తున్నారు. అది ఎన్నికల




సమయంలో ఖర్చు చేయమంటే ఇలా చేయాలో తెలియక తికమక పడుతున్నారు.

# ఇఫ్తార్ విందు సోదర భావాన్ని పెంపొందిస్తుంది



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: ఇఫ్తార్ విందులు సోదరా భావాన్ని పెంపొందిస్తాయని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు చింతా సాయినాథ్ అన్నారు. సంగారెడ్డి పట్టణంలో మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముస్లిం మత పెద్దలతో కలిసి చింతా సాయినాథ్ పాల్గొన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు అని చింత సాయినాథ్ తెలిపారు. కులము మతము వర్గము భేదాలు లేకుండా కలిసి ఇఫ్తార్ విందు చేయడం సోదర భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.

# సంగారెడ్డి పట్టణంలో చెత్త తొలగించడంలో సిబ్బంది నిర్లక్ష్యం



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి లోని లాల్ సబ్ గడ్డలో చెత్త తొలగించడంలో మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు సోమవారం ఆరోపించారు. రోడ్డుపై చెత్త ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. అలాగే సాయి నగర్ హనుమాన్ మందిర్ వెనకాల ఇండ్ల పక్కన చెత్త వేస్తున్నారని అక్కడ ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు అధికారులు స్పందించి చిత్రం తొలగించాలని కోరుతున్నారు.

# హెూలీ పండగ చిన్నారుల రంగులతో ఎంజాయ్



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా: సదాశివపేట పట్టణంలో ఈ మధురమైన హెూలీ పండుగ సందర్భంగా జీవితానికి సంతోష కీర్తి విజయ మరియు వినోదం రంగుల జోడించాలని నేను దేవుడిని ప్రార్థిస్తూ మీ కుటుంబ సభ్యులు హెూలీ శుభాకాంక్షలు తెలుపుతున్నాను ఈ కార్యక్రమంలో. చిన్నారులు వాళ్ల తల్లిదండ్రులు హెూలీ సంబరాలు జరుపుకున్నారు

# మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పులిమామిడిరా



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం మాధవనేని రఘునందన్ రావ్ జన్మదినాన్ని పురస్కరించుకొని గచ్చిబౌలిలోని తన నివాసంలో రాగన్నను తన మిత్ర బృందంతో కలిసి శాలువాతో సత్కరించి హార్థిక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు మాట్లాడుతూ వారికి ఆభగవంతుడు ఆయు రాయోగ్యలను, అష్టైశ్వర్యాలను అందించాలని, రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలందరి ఆశీర్వాదంతో పార్లమెంట్లో అడుగుపెట్టాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుణ్ణి కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు, బీజేవైఎం జిల్లా మాజీ అధ్యక్షులు పెరుమాండ్ల పవన్, మాజీ జిల్లా సెక్రటరీ రాకేష్ ఠాకూర్, బీజేపీ నాయకులు సందీప్ గౌడ్, గొర్లిల్లా శివలింగం, వి.శ్రీశైలం, శక్తి కేంద్రం ఇంచార్జ్ ఆదిత్య, పీఎంర్ యువసేన నాయకులు నల్ల సాయి కిరణ్, తాలెల్మ రాము, కర్చర్ల హరీష్ కుమార్, రాగం అనిల్, చిన్న, గుణాకర్, సోమశంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.



# సంగారెడ్డి పట్టణంలో ఘనంగా చిన్నారుల కూలి వేడుకలు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి పట్టణంలో చిన్నారులు పిల్లలు మంచి రంగులు వేసుకొని రంగులు చిమ్మే గొట్టాలతో ఒకరిని ఒకరు రంగులు చల్లుకున్నారు. హెూలీ పండుగ అంటేనే రాగదేశాలకు అతీతంగా అందర్నీ ఒక్కచోట షేర్ చేయి హెూలీ వేడుకలు ప్రజలందరూ చిన్న పెద్ద తేడాలు లేకుండా ప్రజలందరి జీవితాలలో, సంతోషం వెలుగులు నింపుతూ మన సంస్కృతి, సాంప్రదాయ ల అనుగుణంగా ప్రజలు చిన్నారులు ఆనందోత్సవాలతో సంతోషంగా హెూలీ వేడుకలు జరుపుకున్నారు.

# తూప్రాన్ పట్టణం 5వ వార్డు లో ఘనంగా చిన్నారుల హెూలీ వేడుకలు



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ పట్టణంలోనీ 5వ వార్డు విద్యానగర్ కాలనీ లో చిన్నారులు పిల్లలు ,పెద్దలు అందరూ కలిసి రంగులు పుసుకొని రంగులు చిమ్మే గొట్టాలతో ఒకరిని ఒకరు రంగులు చల్లుకున్నారు. హెూలీ పండుగ అంటేనే రాగదేశాలకు అతీతంగా అందర్నీ ఒక్కచోట చేర్చి చేసుకునే హెూలీ వేడుకలను విద్యానగర్ కాలనీ వాసులు ప్రజలందరూ చిన్న పెద్ద తేడాలు లేకుండా ప్రజలందరి జీవితాలలో, సంతోషం వెలుగులు నింపుతూ మన సంస్కృతి, సాంప్రదాయ ల అనుగుణంగా ప్రజలు చిన్నారులు ఆనందోత్సవాలతో సంతోషంగా హెూలీ వేడుకలు జరుపుకున్నారు. కాలనీవాసులు చిన్నారులు పాల్గొన్నారు

# హెూలీ సంబరాల్లో పాల్గొన్న శివ యూత్ యువకులు





తూప్రాన్ మెదక్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతి నిధి నవీన్ : హెూలీ పండుగ సందర్భంగా చిన్నా పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రజలు రంగులు చల్లుకుంటూ కేరింతలు వేస్తూ హెూలీ సంబరాలను ఎంతో ఘనంగా జరుపుకున్నారు. తూప్రాన్ మెదక్ జిల్లా పట్టణంలో హెూలీ పండుగ వేడుకలను చిన్న పెద్ద తేడా లేకుండా యువతి యువకులు ఎంతో సంతోష%శీ%గ వేడుకలకు జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ జరుపుకున్నారు. ఈ సందర్భంగా మెదక్ పట్టణ శివ యూత్ యువకులు మాట్లాడుతూ ప్రజలు నాణ్యమైన రంగులు మాత్రమే చల్లుకోవాలని సూచించారు. హెూలీ పండుగ సందర్భంగా ప్రజలెవరు రోడ్లపైకి రావద్దని జాగ్రత్తలు తీసుకుని హెూలీ పండుగను జరుపుకోవాలని సూచించారు. ప్రజలందరికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ యూత్ యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# సంతోషాలతో చిన్నారుల హెూలీ వేడుకలు



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ పట్టణంలోనీ 5వ వార్డు విద్యానగర్ కాలనీ లో చిన్నారులు పిల్లలు ,పెద్దలు అందరూ కలిసి రంగులు పుసుకొని రంగులు చిమ్మే గొట్టాలతో ఒకరిని ఒకరు రంగులు చల్లుకున్నారు. హెూలీ పండుగ అంటేనే రాగదేశాలకు అతీతంగా అందర్నీ ఒక్కచోట చేర్చి చేసుకునే హెూలీ వేడుకలను విద్యానగర్ కాలనీ వాసులు ప్రజలందరూ చిన్న పెద్ద తేడాలు లేకుండా ప్రజలందరి జీవితాలలో, సంతోషం వెలుగులు నింపుతూ మన సంస్కృతి, సాంప్రదాయ ల అనుగుణంగా ప్రజలు చిన్నారులు ఆనందోత్సవాలతో సంతోషంగా హెూలీ వేడుకలు జరుపుకున్నారు. కాలనీవాసులు చిన్నారులు పాల్గొన్నారు

# గుర్రాల లింగయ్య బ్యాంక్ అకౌంట్ జిరో బ్యాలన్స్ తక్షణమే రికవరీ చెయాలి డిమాండ్



శివ్వంపేట వాస్తవ తెలంగాణ న్యూస్: మెదక్ జిల్లా శివ్వంపేట మండలం తిమ్మాపూర్ గ్రామ నివాసి గుర్రాల లింగయ్య, గత డిసెంబర్ నెలలో మరణించినాడు. శివ్వంపేట బ్రాంచ్ ఇండియన్ బ్యాంక్ అకౌంట్ లో రూపాయలు 34748.80 ఉండగా అనంతరం జీరో బ్యాలన్స్ కి గురేయింది. ఇది ఇంటి మనిషుల పనేనని తక్షణమే రికవరీ చేయాలని బ్యాంక్ అధికారులకు విన్న వించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయ శివకుమార్ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఓలి సంబరాలు

కూసుమంచి వాస్తవ తెలంగాణ న్యూస్ మార్చ్ 25: కూసుమంచి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు హెూలీ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యూత్ నాయకులు అందరూ కలిసి హెూలీ శుభాకాంక్షలు ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని రాబోవు రాజులలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి బావి భారత ప్రధాని రాహుల్ గాంధీని చేయాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్

# హెూలీ సంబరాల్లో పాల్గొన్న బి ఆర్ టి యు నాయకులు, కాలనీ వాసులు

మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్: హెూలీ పండుగ సందర్భంగా చిన్నా పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రజలు రంగులు చల్లుకుంటూ కేరింతలు వేస్తూ హెూలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. మేడ్చల్ పట్టణంలోని కెఎల్ఆర్ వెంచర్ లోని మహేశ్వరి అపార్ట్ మెంట్ లో కాలనీ వాసులు హెూలీ వేడుకలను జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ టియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలు నాణ్యమైన రంగులు మాత్రమే చల్లుకోవాలని సూచించారు. హెూలీ పండుగ సందర్భంగా ప్రజలెవరు రోడ్లపైకి రావద్దని జాగ్రత్తలు తీసుకుని హెూలీ పండుగను జరుపుకోవాలని సూచించారు. ప్రజలందరికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరి అపార్ట్ మెంట్ ప్రెసిడెంట్ రవిందర్, మాజీ ప్రెసిడెంట్ రవిందర్ రెడ్డి, డాక్టర్ శివకుమార్, అడ్వకేట్ రమేష్, అడ్వకేట్ వినోద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





# చెరువులో పడి బాలుడి మృతి

గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామంలో హెూలీ పండగపూట విషాదం నెలకొంది. చెరువులో పడి బాలుడి మృతి చెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన వడ్ల కార్తీక్ చారి(15) తన తోటి స్నేహితులతో కలిసి ఆదివారం ఈతకు వెళ్లారు. ఈ క్రమంలో చెరువులోకి దిగిన కార్తీక్.. ఈత రాకపోవడంతో మునిగిపోయాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్ళ సాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు.

# ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : బాపట్ల పట్టణ పరిధిలో గల విజయలక్ష్మీ పురం 31 వార్డులో గల అక్సా మసీదు1, నందు ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు బాపట్ల టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే మసీదు అభివృద్ధి పనులను ప్రారంభిస్తానని ఆయన హామీ ఇచ్చారు, వారి సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేసా-న్నారు. ముస్లిం సోదరుల అభివృద్ధికి, బాపట్ల నియోజకవర్గ అభివృద్ధికి ఎప్పుడూ ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మసీద్ ప్రెసిడెంట్ అల్లాహ్ భక్షీ, సెక్రటరీ ఖయ్యూం, వైస్ ప్రెసిడెంట్ షేక్ కరిముల్లా, జాయింట్ సెక్రటరీ షరీఫ్, షేక్ హనీఫ్ , సయ్యద్ అమీర్ ఎక్కలదేవి నాగరాజు మాజీ కౌన్సిలర్ (తేదేపా )తదితరులు

# తిరుపతి లోక్ సభఅభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ కి ఘన స్వాగతం



గూడూరు, వాస్తవ తెలంగాణ :తిరుపతి లోక్ సభ స్థానానికి బిజెపి.అభ్యర్థిగా పోటీచేయుచున్న వెలగపల్లి వరప్రసాద్ కి ఘన స్వాగతం పలికిన బి జె పి, టి డి పి మరియు జనసేన నాయకులు సోమవారం గూడూరు , విందూరు రోడ్డు లో ఉన్న బిజెపి కార్యాలయానికి విచ్చేసిన తిరుపతి లోక్ సభ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ కి రాష్ట్ర బి జె పి నాయకులు కాణిపాకం దయాకర్ మరియు వి.రాఘవేంద్ర మరియు కార్యకర్తలు ఆయన కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ పేదల పక్షపాతి అత్యున్నత విద్యావంతుడు, ప్రజాసేవే పరమావధిగా భావించే వరప్రసాద్ ని గెలిపించుకోవడం ఎంతైనా అవసరం ఉందని అన్నాడు. ఆయన ఇది వరకే ఒకసారి ఏం పి గాను, ఎమ్మెల్యే గాను పనిచేసి ప్రజా సమస్యల మీద పూర్తి స్థాయిలో అవగాహన ఉంది. ప్రతినిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల కొరకు పరిష్కారం కోసం పాటుపడే వరప్రసాద్ నిస్వార్థ పరుడు అని నాయకులు కొనియాడారు. ఈసందర్భంగా వరప్రసాద్ కు బి జె పి కార్యకర్తలు, టి డి పి మరియు జనసేన కార్యకర్తలు కార్య క్రమంలో

# సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ళుకు పటిష్టమైన భద్రత ఏర్పాటు

**ఎన్నికల నిబంధనలను ఎవరు అతిక్రమించకుండా తగిన చర్యలు తీసుకున్నాం.**

**ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళికాబద్ధమైన ఏర్పాట్లుచేశాం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ళుకు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. మార్చి 25న సోమవారం అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ల సందర్భంగా తీసుకున్న భద్రత ఏర్పాట్ల గురించి జిల్లా ఎస్పీ వివరించారు.అద్దంకి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ళుకు సుమారు 2.5 లక్షల నుండి 3 లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున దానికి అనుగుణంగా మొత్తం బాపట్ల, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాలకు చెందిన సుమారు 700 మంది పోలీసులతో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు.ప్రజలకు పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళిక బద్ధంగా తగిన ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రస్తుతం ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరు వాటిని అనుసరించాలన్నారు. ఎన్నికల నియమావళిని ఎవరైనా ఉల్లంఘించిన, ఇతరులను కించపరిచే విధంగా, రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన, రాజకీయ పార్టీల జెండాలు కానీ, గుర్తులు కానీ ప్రదర్శించిన, శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. దేవాలయ ప్రాంగణ పరిసరాలు, ప్రవేశ మార్గములు, క్యూలైన్లలో తోపులాటలు లేకుండా పోలీస్ శాఖ సూచించే సూచనలను పాటిస్తూ ఎటువంటి అవాంఛనీ-య ఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో తిరునాళ్ల జరిగే విధంగా ప్రజలు సహకరించాలని ఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా, తిరునాళ్లకు వచ్చే భక్తులకు పార్కింగ్ సమస్యలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారు. నామ్ హైవే పై ఒంగోలు నుండి అద్దంకి మీదుగా హైదరాబాద్ వైపు వెళ్ళవలసిన వాహనాలను, హైదరాబాదు నుండి అద్దంకి మీదుగా ఒంగోలు వెళ్ళవలసిన వాహనాలను దారి మళ్లించడం జరిగింది.

# జిన్నారం లో డప్పు వాయిద్యాలతో ఘనంగా హెూలీ సంబరాలు





జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా జిన్నారం లో హెూలీ వేడుకలను సోమవారం జరుపుకున్నారు. ఈ వేడుకల్లో రాష్ట్ర యువత నాయకులు వెంకటేశం గౌడ్, శ్రీధర్,ఆనంద్,సింహ రెడ్డి, మోహన్, రాజు, శ్రీకాంత్ గ్రామ యువకులతో కలిసి ఉత్సాహంగా రంగులు చల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సహజ సిద్ధమైన రంగులే వాడాలంటూ పిలుపునిచ్చారు. డప్పు దరువుల మధ్యన గ్రామంలోని ప్రధాన వీధుల్లో కేరింతలు కొడుతూ రంగులు చల్లుకుంటూ ర్యాలీ నిర్వహించారు.

# సీసీ రోడ్లు పనులను ప్రారంభించిన గ్రామ పెద్దలు

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్:- సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామంలో ఆదివారం నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి ఆదేశాల మే-రకు బోరంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు యువత యువకులు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ... ప్రతి గ్రామల అభివృద్ధి చేయుట ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి యొక్క లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దిలీప్ రెడ్డి, బీరప్ప, ప్రశాంత్, నాగన్న, గోపాల్, రమేష్, తుకారాం, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు



కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు యువత యువకులు తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్

## బోరంచ గ్రామంలో హోళీ సంబరాలు

మండలం పరిధిలో బోరంచ గ్రామంలో హోళీ పండుగ సందర్భంగా సోమవారం గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు చిన్నారులు అధ్వర్యంలో వాడవాడలా లో రకరకాల కలర్స్ తో తిరుగుతూ హోళీ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఘనంగా హోళీ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రతి ఒక్కరికీ హోళీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# మట్టల ఆదివారం




ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి:ఉదయగిరి క్రిస్టియన్ పాలెం నుండి పంచాయతీ బస్టాండ్ మీదుగా ఏబీఎం కాంపౌండ్ లో బర్డిట్ మెమోరియల్ సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ వరకు సంఘ పెద్దలు సంఘ కాపరి మరియు సండే స్కూల్ పిల్లలు స్త్రీలు ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. 2024 సంవత్సరముల క్రితం ఈ లోకానికి ఏసుప్రభువు జన్మించి 33½ సంవత్సరం ఈ లోకంలో ఉండి అనంతరం సిలువ వేయడం జరిగింది. దీనినే గుడ్ ఫ్రైడే అంటారు దానికి ముందుగా ఏసుప్రభువుల వారు ఎరుషలేము లోనికి ప్రవేశించిన దినాన్ని మట్టల ఆదివారముగా ఆచరిస్తారు, సంఘ కాపరి రెవరెండ్ పరిమి సుధీర్ కుమార్ సంఘ పెద్దలు ఈ ప్రసాదరావు, బీ జాషువా, ఈ జోషి బ్లెస్సింగ్ టౌన్, కే రాబర్ట్ ప్రభాకర్, బి ఏసుదాసు, సండే స్కూల్

## ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు



కూసుమంచి వాస్తవ తెలంగాణ మార్చి 25 :కూసుమంచి గణపేశ్వర స్వామి ఆలయ ప్రాంగణములో అయ్యప్ప స్వామి జన్మ దిన సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించి స్వామి భక్తులు ఘనంగా భజనలు నిర్వహించారు అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదం పంచామృతం అందజేసిన వారు ఈ కార్యక్రమంలో కూసుమంచి గ్రామ భక్తులు మరియు ఇతర గ్రామాల భక్తులు పాల్గొన్నారు

# క్రైస్తవులకు ప్రత్యేకంగా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల పోస్టర్ విడుదల చేసిన గూడూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్.

**పాల్గొన్న రాష్ట్ర టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఈటె స్వామి దాస్.**

గూడూరు, వాస్తవ తెలంగాణ : రాష్ట్ర క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షులు ఊరందూరు సురేంద్ర బాబు, తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ ల ఆధ్వర్యంలో గూడూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ లో క్రైస్తవ సమాజం పట్ల తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నిబద్ధత, క్రైస్తవులకు ప్రత్యేకంగా ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు పోస్టర్ ను విడుదల చేసే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గూడూరు మాజీ ఎమ్మెల్యే,ప్రస్తుత టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మరియు రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు ఈటె స్వామిదాస్ లు పాల్గొని పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ, గతంలో క్రైస్తవ స్మశాన వాటికలు కానీ చర్చిలు కానీ కమ్యూనిటీ భవనాలకు కానీ విధులు మంజూరు చేసి చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేశారని, అలాగే క్రైస్తవ మైనారిటీల కొరకు రుణాలు మంజూరు చేశారని, క్రైస్తవుడని చెప్పుకుంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి వాటన్నిటినీ రద్దుచేసి క్రైస్తవుల సంక్షేమాన్ని విస్మరించారని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు యువ గళం పాదయాత్రకు సూళ్లూరుపేట నియోజకవర్గానికి విచ్చేసినప్పుడు క్రైస్తవులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేయగా గూడూరు నియోజకవర్గం నుండి వందల సంఖ్యలో దైవ సేవకులు, క్రైస్తవ సోదరులు తరలి వెళ్లి క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినప్పుడు ఆయన స్పందించి మీ సమస్యలన్నిటినీ చంద్రబాబు తో చర్చించి మీకు ప్రత్యేకంగా మానిఫెస్టో విడుదల చేస్తానని హామీ ఇవ్వడం, ఆయన క్రైస్తవుల కొరకు ప్రత్యేకంగా విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలలో గూడూరు నియోజకవర్గం నుండి వారి దృష్టికి తీసుకెళ్లిన సమస్యలు ఉండడం సంతోషదాయకమని, అందుకు నారా లోకేష్ బాబు గారికి చంద్రబాబు నాయుడు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నానని అన్నారు. నేను మునిసిపల్ చైర్మన్ గా ఉన్నప్పటినుండి క్రైస్తవులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటున్నానని , చర్చి నిర్మాణాల విషయంలో కానీ క్రైస్తవుల మీటింగ్లు విషయంలో కానీ నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తూనే ఉన్నానని, గూడూరు స్మశాన వాటికను కూడా ఎంపీ నిధులతో సగం ప్రహరీ గోడ నిర్మించామని, మరల అధికారంలోకి రాగానే పూర్తిగా ప్రహరీ గోడ నిర్మిస్తామని , ఎల్లప్పుడూ మీ వాడిగా మీ కుటుంబంలో ఒకడిగా మెలిగే నన్ను మీ ప్రార్థనలో జ్ఞాపకం చేసుకొని మీరందరూ కలిసికట్టుగా నన్ను ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించాలని కోరుకుంటున్నానని అలాగే తెలుగుదేశం పార్టీకి చంద్రబాబు నాయుడు గారికి పూర్తి మద్దతును తెలియజేసి అండగా నిలవాలని ఆయన ఈ సమావేశానికి విచ్చేసిన దైవ సేవకులను, క్రైస్తవ సోదరులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు ఈటె స్వామిదాస్ మాట్లాడుతూ కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ క్రైస్తవులకు చేసింది ఏమీ లేదని గతంలో బిజెపితో పొత్తు ఉన్నప్పుడు కూడా తెలుగుదేశం పార్టీ క్రైస్తవ సమాజం పట్ల పూర్తి నిబద్ధతతో వ్యవహరించిందని క్రైస్తవులకు పూర్తి అండదండలుగా తెలుగుదేశం పార్టీ నిలిచిందని గుర్తు చేశారు.



క్రైస్తవుల పై ఎలాంటి దాడులు జరగకుండా కఠిన చర్యలు చేపట్టామని క్రైస్తవులు అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు విడుదల చేసి వారి సంక్షేమానికి చంద్రబాబు నాయుడు పాటు పడ్డారన్నారు. ఈరోజు చంద్రబాబు నాయుడు క్రైస్తవులకు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో పాస్టర్లకు గుర్తింపు కార్డులు ఇస్తామని, పాస్టర్లకు ఇచ్చే గౌరవ వేతనం కొనసాగిస్తామని , అర్హత కలిగిన పాస్టర్లను గుర్తింపు కార్డు అను సంధానం చేసి పేద పాస్టర్ లందరికీ గౌరవ వేతనం ఇస్తామని, మైనారిటీ కార్పొరేషన్ నుండి క్రైస్తవులను వేరుచేసి క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి దానికి ప్రత్యేక నిధులు కేటాయించి క్రైస్తవుల అభివృద్ధికి పాటు పడతామని, స్మశాన వాటికలకు కమ్యూనిటీ భవనాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామని, చర్చిల నిర్మాణానికి దామాషా పద్ధతిలో ప్రభుత్వం ద్వారా ఆర్థిక సం-శయం అందజేస్తామని, దైవ సేవ పట్ల ఆసక్తి కలిగి హైదరాబాదు చెన్నై తదితర ప్రాంతాల కెళ్ళి బైబిల్ కాలేజీలో చేరి పాస్టర్ ట్రైనింగ్ చేయాలని ఆసక్తి ఉన్నా కానీ చేయలేని ఆర్థిక స్తోమత లేని వారి కొరకు ఆంధ్ర రాష్ట్రంలో అవసరమైన దగ్గర థియోలాజికల్ బైబిల్ కాలేజీలు ఏర్పాటు చేసి దైవ సేవకు ఆసక్తి కలిగిన వారికి పాస్టర్ ట్రైనింగును ఉచితంగా అందజేస్తామని ప్రకటించారని, క్రైస్తవులకు ప్రత్యేకంగా ఇంత మంచి సూపర్ సిక్స్ పథకాలు తన మేనిఫెస్టోలో ప్రకటించినందుకు చంద్రబాబు నాయుడు కి లోకేష్ బాబు కి హృదయపూర్వక ప్రత్యేక వందనాలు తెలియజేస్తున్నామన్నారు. ఇంకా పలువురు క్రైస్తవ నాయకులు క్రైస్తవుల సంక్షేమానికి అభివృద్ధికి ప్రత్యేకంగా మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించినందుకు తెలుగుదేశం పార్టీకి చంద్రబాబు నాయుడు కి లోకేష్ బాబుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షులు ఊరందూరు సురేంద్రబాబు, తిరుపతి పార్లమెంటు క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్, తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ కార్యదర్శి బక్కా రత్న శేఖర్, గూడూరు పట్టణ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు వేల్పుల ప్రభుదాస్ గూడూరు మండల క్రిస్టియన్ సెల్ కార్యదర్శి డేవిడ్, గూడూరు నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ కార్యదర్శి ధన్యాసి విజయకుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి వంగపూరి నాగరాజు, దైవ సేవకులు జయరాజ్, రమేష్, ఈశ్వరయ్య, నియోజకవర్గ ఐటీడీపీ సభ్యులు విక్రమ్ అశోక్ పల్లి కోటేశ్వరరావు , వేల్పుల రమేష్ కుమార్, పలువురు దైవ సేవకులు మరియు క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ సర్టిఫికెట్లు తీసుకోండి



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : రెండు నెలల క్రితం న్యాక్ ద్వారా సీఎం విశ్వకర్మ పథకం కింద తాపీ పనిలో ఆరు రోజులు ఉచితశిక్షణ ఇచ్చారు సంబంధిత వ్యక్తులకు కావలి రోడ్ లోని సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న న్యాక్ కార్యాలయంలో బుధవారం నుంచి సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు ఎస్ పి ఓ సి పర్సన్ లక్కినేని ప్రకాష్ వెల్లడించారు ఈ విషయాన్ని గమనించి తాపీ పనిలో శిక్షణ పొందిన వాళ్లు తమ సర్టిఫికెట్ తీసుకోవాలని కోరారు

# వాసవి క్షేత్రంలో ఘనంగా అయ్యప్ప స్వామి జయంతి మహోత్సవం



(వాస్తవ తెలంగాణ ) పెదన :శ్రీ అయ్యప్ప స్వామి వారి జయంతి ని పురస్కరించుకుని పెదన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రంలోని శ్రీ హరిహర శ్రుత అయ్యన్ అయ్యప్ప స్వామి వారి ఉపాళయము నందు అయ్యప్ప స్వామి వారికి 18 రకముల ద్రవ్యములతో ప్రత్యేక పూజలు, అభిషేకములు శ్రీ వాసవి క్షేత్రం ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు అత్యంత "భక్తి" శ్రద్ధలతో నిర్వహించారు. పెడన పట్టణ మరియు పరిసర ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ స్వామివారిని దర్శించుకున్న భక్తులకు పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా స్వామి వార్లకు నూతన వస్త్రాలు బహూకరించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కొల్లిపర నరసింహారావు, జల్లూరి రాంబాబు కార్యదర్శి జవ్వాజి నాగు సభ్యులు జల్లూరి బాల కొల్లూరి భాస్కర్ జల్లూరి సాయి పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి కార్యవర్గ సభ్యురాలు కొల్లూరి అపర్ణ, బొలిశెట్టి విమల తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా ప్రజలకు హోళీ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ క్రాంతి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :హోళీ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రజలకు హోళీ పండుగ శుభాకాంక్షలు ఆదివారం తెలిపారు. రాగదీశాలకు అతీతంగా అందర్నీ ఒక్కచోట చేర్చి ఈ హోళీ వేడుకలను ప్రజలందరి జీవితంలో సంతోషాలతో వెలుగులు నింపాలని ఆమె ఆకాంక్షించారు మన సంస్కృతి, సాంప్రదాయాల కనుగుణంగా జిల్లా ప్రజలు ఆనందోత్సవాలతో హోళీ వేడుకలు జరుపుకోవాలని కలెక్టర్ అభిలాషించారు. చిన్న పిల్లలు చెరువుల వెంబడి మాజీర నది తీరాన బావుల వద్దకు ఎల్లరాదని ఆమె పేర్కొన్నారు.

## శివాలయములో పూజలు నిర్వహించిన బిజెపి కార్యకర్తలు



కూసుమంచి వాస్తవ తెలంగాణ న్యూస్:కూసుమంచి గణపేశ్వరాలయంలో బిజెపి పార్టీ ఖమ్మం పార్లమెంటరీ స్థానం తాంధ్ర వినోద్ రావుకు ప్రకటించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ శివాలయములో తన గెలుపును ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గుండా ఉపేందర్ రెడ్డి వేముల జనార్దన్ రావు ప్రభాకర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## స్నాతకం"మంగళ స్నానం. పెళ్లి కుమారుడు వరుణ్ కుమార్ రెడ్డి.



**నిబ్రహ్మచర్యం" నుండి "గృహస్థాశ్రమం" స్వీకరించడానికి సిద్ధంచేస్తున్న కార్యక్రమం.**
**గ్రామస్తులు అందరు దీవిస్తున్న సందర్భం.**

మద్రిపాడు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ): పెళ్లిరోజుకు ఒకరోజు ముందర "స్నాతకం"(మంగళ స్నానం, నలుగు )అనే ముఖ్యమైన కార్యక్రమం జరుపుకోవడం ఆచారం. పెళ్లి కుమారుడి ఇంటిలో పురోహితులు స్నాతక కార్యక్రమాన్ని నిర్వహించారు విఘ్నేశ్వర పూజతో మొదలుపెట్టి, అన్ని ప్రాయశ్చిత్తాల కోసం, శరీర శుద్ధి కోసం వరుడితో (వరుణ్ కుమార్ రెడ్డి )గోత్ర స్నానాలు చేయించారు వరుడిని "బ్రహ్మచర్యం" నుండి "గృహస్థాశ్రమం" స్వీకరించడానికి సిద్ధంచేసి పురోహితుడు ఆదేశంతో-అంగీకారంతో "గృహస్థాశ్రమం" స్వీకరించే ఏర్పాటుచేసి, అతిథిని దేవుడులా భావించాలని తల్లిని, తండ్రి ఇరువైపులా నిల్చొని సమాజ శ్రేయస్సే ధ్యేయంగా జీవించమని, దానం చేసేటప్పుడు శ్రద్ధగా చేయమని,పెద్దవారి నుంచి ధర్మ సూక్ష్మాలను తెలుసుకొని-వారనుసరించిన మార్గాన్ని ఎంచుకోమని "వరుడికి శుభం కలుగుగాక" అని ఆశీర్వదించి గురువు వరుడిని గృహస్థాశ్రమానికి సిద్ధం చేసారు.

## బిజెపి పాలనలో నిరుద్యోగులకు అన్యాయం



కూసుమంచి వాస్తవ తెలంగాణ న్యూస్ మార్చ్ 25:యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు గుగులోత్ సురేష్ నాయక్ తిరుమలాయపాలెం : బిజెపి పాలనలో నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని మండల యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్ నాయక్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాల భర్తీ చేస్తామనీ చేయలేదనీ, పేద ప్రజలపై , రైతులపై, మహిళలపై నిరంతరంగా దేశంలో దాడులు జరుగుతున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదనీ, బిజెపి పాలనలో మత కొల్లోళ్లలు జరుగుతున్న స్పందించడం లేదనీ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలనలో నిరుపేద సామాన్య ప్రజలకు ఉచిత విద్యుత్ బిల్లు, గ్యాస్ సిలిండర్ల పై సబ్సిడీ అందిస్తున్నామనీ, మహిళలకు నిరంతరంగా ఉచిత బస్ టికెట్ సౌకర్యాలు కల్పిస్తున్నమని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అభ్యర్థిత్వం కోసం ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్తలు శ్రమించాలని కోరారు.

## మన్నే వరుణ్ కుమార్ రెడ్డి ని ఆశీర్వదించిన ఆనం



మద్రిపాడు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):మద్రిపాడు మండలం , పడమటి నాయుడు పల్లి వాస్తవ్యులు శ్రీ మన్నే వెంకటేశ్వర రెడ్డి – శ్రీమతి మౌనిక వారి కుమారుడు చి.వరుణ్ కుమార్ రెడ్డి వివాహ నలుగు కార్యక్రమంలో పాల్గొని వరుడిని ఆశీర్వదించిన మాజీ మంత్రివర్యులు ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028